క్లుప్తంగా

ఆదాలకు మద్దతుగా ప్రచారం



నెల్లూరు(బారకాసు): ఎంపీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయ కర్త ఆదాల ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా 38వ డివిజన్లో ప్రచారాన్ని కార్పొరేటర్ దాసరి అమృత ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. టెక్కేమిట్ట తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుతూ కరపత్రాలను అందజేశారు. రూరల్ నియోజకవర్గంలో ఆదాల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



నెల్లూరు(బారకాసు): రూరల్‌లోని 25 / 4 చెన్నకేశవనగర్ సచివాలయ పరిధిలో గల ఆర్టీసీ కాలనీ, రిజిస్టర్ ఆఫీస్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 25వ డివిజన్ ఇన్‌చార్జి నవాబ్‌జాన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ పేర్నేటి కోటేశ్వరరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఖాదర్‌బాషా, మాజీ సర్పంచ్ పాడమేకల సులోచనమ్మ, శ్రీహరియాదవ్, జాహీద్, శ్రావణ్, రవి, కృష్ణంరాజు, వెంకటేశ్వర్లు, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

బీసీలను దగా చేస్తున్న టీడీపీ



మాట్లాడుతున్న నేతలు

నెల్లూరు(టౌన్): కల్లబొల్లి కబుర్లు చెప్తూ బీసీలను టీడీపీ దగా చేస్తోందని ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యార్థి యువజన సంఘ రాష్ట్ర కన్వీనర్ మురళీకృష్ణయాదవ్, ఏపీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిత్యసాయి ఆరోపించారు. నగరంలోని వీఆర్ కళాశాల మైదానంలో విలేకరుల సమావేశంలో శుక్రవారం వారు మాట్లాడారు. జిల్లాలో 50 శాతానికిపైగా ఉన్న బీసీలకు మొండిచేయి చూపిందని మండిపడ్డారు. వెంకటగిరి, కావలి, సర్వేపల్లి, ఉదయగిరి, కందుకూరు ప్రాంతాల్లో 50 శాతం బీసీ ఓట్లు ఉన్నాయని, వీరికి సీట్లు కేటాయించాకే ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో టీడీపీకి బీసీలు బుద్ధి చెప్తారన్నారు. బీసీ విద్యార్థి యువజన నేతలు రామరాజు యాదవ్, నాయబ్ రసూల్, ప్రసాద్, నాగరాజు, సుధీర్, రవి, మహేష్ పాల్గొన్నారు.

ద్వాదశ జ్యోతిర్లింగాల ఏర్పాటు



నెల్లూరు(బృందావనం): మహాశివరాత్రిని పురస్కరించుకొని వేదాయపాళెంలోని బ్రహ్మకుమారీస్ జిల్లా కార్యాలయంలో ద్వాదశ జ్యోతిర్లింగాల దర్శనాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన లేజర్ షో అలరించింది. మహాశివుడి దర్శనభాగ్యాన్ని శనివారం సైతం కల్పించనున్నామని జిల్లా ముఖ్యసంచాలకులు బ్రహ్మకుమారి ప్రసన్న తెలిపారు.

భక్తిగీతాలాపన పోటీలు



నెల్లూరు(బృందావనం): మహాశివరాత్రిని పురస్కరించుకొని పురమందిర ప్రాంగణంలోని వర్ధమాన సమాజ హాల్లో భక్తిగీతాలాపన పోటీలను సృజన సాహిత్య, సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు దగ్గుపాటి రాధాకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. న్యాయనిర్ణేతగా సంగీత విద్వాంసురాలు ముప్పిరాల ఇందిర వ్యవహరించారు. వైద్యులు మాదాల వెంకటేశ్వరరావు, సుధాకర్, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ప్రసన్నలక్ష్మి, టీవీ నటుడు మురళీమోహన్‌రావు, సూర్యనారాయణ, సుజాతారెడ్డి, జయలక్ష్మి పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని ఏసీ స్టేడియంలో న్యాయవాదులకు క్రికెట్ పోటీలను నెల్లూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వర్, ప్రధాన కార్యదర్శి సుందరయ్యయాదవ్ నేతృత్వంలో నిర్వహించిన పోటీలకు ముఖ్యఅతిథులుగా న్యాయమూర్తులు లక్ష్మీనారాయణ, భరద్వాజ్ హాజరయ్యారు. ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు వేనాటి చంద్రశేఖర్‌రెడ్డి, శేషారెడ్డి, రోజారెడ్డి, మోహన్‌రావు, రమణారెడ్డి, రమణ, టోర్నీ నిర్వాహకులు నావూరు శ్రీధర్, ధన్‌పాల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

శంభో.. శివశంభో

- భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి



మూలస్థానేశ్వరాలయంలో భక్తుల రద్దీ

నెల్లూరు(బృందావనం): మహాశివరాత్రి పర్వదినాన్ని నగరంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఆలయాల్లో మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, లింగోద్భవాభిషేకం, విశేష పూజలు తదితరాలను భక్తిప్రపత్తులతో నిర్వహించారు.

➡ మూలాపేటలోని భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వరస్వామి దేవస్థానంలో గిన్నెభిక్ష అలంకారం, లింగోద్భవాభిషేకం, నందిసేవను వేడుకగా నిర్వహించారు. ఉభయకర్తలుగా బాలచంద్ర, రాజేష్, రేబాల ఇందిర, పులిమి రమేష్‌రెడ్డి, కమలాకర్‌రెడ్డి, దినకర్‌రెడ్డి వ్యవహరించారు. దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ లోకిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఈఓ అరంబాకం వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

➡ విరాట్‌నగర్‌లోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమాంబ కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. సుప్రభాతసేవ, అభిషేకాలు, పూలంగిసేవ, కలశతీర్థం, విఘ్నేశ్వరుడికి పూజ తదితరాలను జరిపారు. మందిరంలోని గాయత్రీదేవి, విశ్వకర్మభగవాన్‌కు పూజలు చేశారు. సుమారు 2500 మందికి పైగా భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. పట్టణ విశ్వబ్రాహ్మణ సేవా సంఘ శాశ్వత అధ్యక్షుడు కందుకూరు చెంగయ్య ఆచారి, ప్రధాన కార్యదర్శి ఇందుకూరు రమేష్‌కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి బల్లవోలు రమణయ్య, ఉపాధ్యక్షులు అలిమేలి శ్రీహరి, భాస్కర్, కోశాధికారి దండపాణి సురేష్, దేవస్థాన పాలకమండలి సభ్యులు కందుకూరు జనార్దన్, కాపులూరి చెంచుకృష్ణ, ఉమామహేశ్వరి, శిరీష, లక్ష్మి పాల్గొన్నారు.

➡ పొర్లుకట్ట వద్ద పెన్నానదిలో సైకత లింగానికి పినాకినీ స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూజలు చేశారు. సైకత లింగానికి అర్ధనారీశ్వర అలంకారం చేసి పాలు, తేనె, విభూది, కుంకుమ, గంధం తదితరాలతో పూజలను మునీంద్ర, శేషు, బుజ్జయ్య, నాగేంద్రస్వామి జరిపారు. పినాకినీ స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మోపూరు పెంచలయ్య, కార్యవర్గ సభ్యులు కృష్ణారెడ్డి, నరసింహం, మస్తానయ్య, చొక్కలింగం, శేషు, నాగరాజు, సుధాకర్, ధనుంజయ, శీనయ్య మురళి తదితరులు పాల్గొన్నారు.

➡ సీఏఎం హైస్కూల్ రోడ్డులోని ఉమామహేశ్వరస్వామి దేవస్థానంలో మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. స్వామివారు చందనాలంకారంలో దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా బోగోలు మోహన్‌రెడ్డి, నిర్మల, దుర్గి వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, సురేష్ వ్యవహరించారు. దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్తలు బాలాజీసింగ్, ధర్మసింగ్, ఈఓ మల్లికార్జునరెడ్డి పర్యవేక్షించారు.

➡ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థాన ప్రాంగణంలోని మీనాక్షి సుందరేశ్వరస్వామి ఆలయంలో గిన్నెభిక్ష అలంకారం, లింగోద్భవాభిషేకం తదితరాలను నిర్వహించారు. ఉభయకర్తలుగా సులోచనమ్మ, ఆల్తూరు గిరీష్‌కుమార్‌రెడ్డి, లత, ఆల్తూరు మహేష్‌కుమార్‌రెడ్డి, రాధిక దంపతులు వ్యవహరించారు. దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త రత్నం జయరామ్, ఈఓ వెంకటసుబ్బయ్య పర్యవేక్షించారు.

➡ సుజాతమ్మకాలనీలోని కృష్ణయోగ, అష్టలక్ష్మి మందిర ప్రాంగణంలో గల ఉమాదేవి సమేత నాగేశ్వరస్వామి దేవస్థానంలో మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, ఏకరుద్రాభిషేకాలు, ప్రదోషకాల పూజలు తదితరాలను నిర్వహించారు. గణపతి సచ్చిదానంద కృష్ణజ్ఞాన బోధ సభ ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ అజయ్‌కుమార్ పర్యవేక్షించారు.

➡ మూలాపేటలోని శంకరమఠంలో మహామృత్యుంజయ హోమాన్ని కంచికామకోటి పీఠానికి చెందిన సోమేశ్వరశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉభయకర్తలుగా గరికిపాటి సోమేశ్వరదీక్షిత్, జానకి సుష్మ వ్యవహరించారు. మఠం నిర్వాహకులు నందకిషోర్, ఉషాకుమారి దంపతులు పర్యవేక్షించారు.

నెల్లూరు(వీఆర్సీసెంటర్): వెంకటేశ్వరపురంలో కొలువైన రామలింగేశ్వరస్వామి ఆలయంలో క్షీరాభిషేకాన్ని నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది.





వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో..



పినాకినీ స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



వెండినంది సేవ



శంకరమఠంలో హోమం



ఉమామహేశ్వరస్వామి దేవస్థానంలో..



వెంకటేశ్వరపురంలో..



ఉమా నాగేశ్వరస్వామి దేవస్థానంలో..

కోటంరెడ్డిని ఓడించేందుకు సిద్ధంగా ప్రజలు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నేతలు

నెల్లూరు(దర్గామిట్ట): నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. నగరంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ నేతలతో కలిసి విలేకరులతో శుక్రవారం ఆయన మాట్లాడారు. తన స్వార్థం కోసం ధనాపేక్షతో రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిపై కోటంరెడ్డి కపట ప్రేమను ఒలకబోస్తున్నారని విమర్శించారు. నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌కు అప్పట్లో కార్పొరేటర్‌గా అవకాశం కల్పించింది ఆనం వివేకా అనే విషయం ప్రజలందరికీ తెలుసునని.. తాను ఇప్పించానని కోటంరెడ్డి గొప్పలు చెప్పుకొంటున్నారని ఆరోపించారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై మాట్లాడే అర్హత కోటంరెడ్డికి లేదని చెప్పారు. రాజ్యసభ సభ్యుడు వేణంబాక విజయసాయిరెడ్డిపై మాట్లాడే స్థాయి ఆయనకు లేదన్నారు. మాజీ మేయర్ అజీజ్‌ను తన స్వార్థం కోసం టీడీపీలోకి పంపి గొంతు కోశారని విమర్శించారు. బీసీలు, మైనార్టీలంటే కోటంరెడ్డికి ద్వేషమని, వారిని అక్కున చేర్చుకోవడం అనిల్‌కు ఇష్టమని తెలిపారు. రూరల్ నియోజకవర్గంలో ఆదాల ప్రభాకర్‌రెడ్డి చేతుల్లో పరాజయం తథ్యమన్నారు. మైనార్టీలంటే ఇష్టం లేని వ్యక్తులను కోటంరెడ్డి వెనుకేసుకొస్తున్నారని ధ్వజమెత్తారు. కార్పొరేటర్ విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాదవ మహాసభ జయప్రదానికి పిలుపు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): తాడేపల్లిలో ఆదివారం నిర్వహించనున్న అఖిల భారతీయ యాదవ మహాసభను జయప్రదం చేయాలని యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు నాగకిశోర్ శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కార్యక్రమానికి భారీగా తరలిరావాలని కోరారు.

పారిశుధ్య కార్మికులు దేవతామూర్తులు

- ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి



మహిళా పారిశుధ్య కార్మికులకు బహుమతులను అందజేస్తున్న ఆదాల ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు(అర్బన్): చెత్తాచెదారాలను తొలగిస్తూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ముందుంటున్న మహిళా పారిశుధ్య కార్మికులు దేవతామూర్తుల్లాంటి వారని ఎంపీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. దర్గామిట్టలోని జీజీహెచ్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆస్పత్రి, మెడికల్ కళాశాల అభివృద్ధి కమిటీ కో ఆర్డినేటర్ లక్ష్మీసునంద ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ మాట్లాడారు. మహిళా పారిశుధ్య కార్మికులను సత్కరించడాన్ని తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. పారిశుధ్య కార్మికుల పిల్లలు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కాంక్షించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. మేయర్ స్రవంతి, పార్టీ జిల్లా మహిళాధ్యక్షురాలు గౌరి, కార్పొరేటర్ అమృత తదితరులను సత్కరించారు. 300 మంది మహిళా పారిశుధ్య కార్మికులకు చీరలను ఎంపీ పంపిణీ చేశారు. పెద్దాస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ గంగాధర్, డిప్యూటీ సూపరింటెండెంట్ మస్తాన్‌బాషా, ఏడీ డాక్టర్ కళారాణి, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పార్టీ నగరాధ్యక్షుడు సన్నపురెడ్డి పెంచలరెడ్డి, ఏఎంసీ చైర్మన్ పేర్నేటి కోటేశ్వరరెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించుకుందాం



నెల్లూరు(వేదాయపాళెం): రానున్న ఎన్నికల్లో నెల్లూరు లోక్‌సభ స్థానం నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయనున్న విజయసాయిరెడ్డికి భారీ మెజార్టీ వచ్చేలా కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ సంక్షేమ మండలి బోర్డు డైరెక్టర్ పెద్దిపోగు కోటేశ్వరరావు కోరారు. నగరంలోని రాజేష్ మాదిగ భవన ఆవరణలో జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల మాదిగ సంక్షేమ సంఘ కార్యవర్గ సభ్యులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాకు చెందిన విజయసాయిరెడ్డిని నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా ఎంపిక చేయడం జిల్లా వాసుల అదృష్టమని చెప్పారు. రాష్ట్రానికి జగనన్న పాలన అవసరమని తెలిపారు. కలిసికట్టుగా పనిచేసి పార్టీ విజయం కోసం కృషి చేస్తామని తీర్మానం చేశారు. అట్లూరి యోహాన్, దళిత రైతు నేత పల్లె లాజర్, రాజేష్, మాడుగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఉచితంగా ఇళ్ల స్థలాలు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ ఆదాల

నెల్లూరు సిటీ: కోడూరుపాడు, నారాయణరెడ్డిపేట, నవలాకులగార్డెన్స్ ప్రాంతాల్లోని పేదలకు ఎన్నికల అనంతరం నెల్లోనే ఇళ్ల స్థలాలను ఉచితంగా అందజేయనున్నామని ఎంపీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఒకటో డివిజన్లోని కోడూరుపాడు కల్తీ కాలనీలో ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా సంగీతం నవీన్ ఆధ్వర్యంలో రెండు వేల మంది ఎంపీ సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం ఎంపీ మాట్లాడారు. పేదలకు చెందాల్సిన సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ఒకే వ్యక్తి దక్కించుకోవడం అన్యాయమని చెప్పారు. పార్టీలో చేరిన వారికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి రానున్న ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నుంచి తనను, ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. డీసీసీబీ మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి, మేయర్ స్రవంతి, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామిరెడ్డి, నేతలు లేబూరు పరమేశ్వరరెడ్డి, జానా నాగరాజ్‌గౌడ్, వాల్మేటి లక్ష్మీనారాయణరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఒట్టూరు సుధాకర్‌యాదవ్, వేణుయాదవ్, వాల్మేటి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా కల్యాణ మహోత్సవం



నెల్లూరు(బృందావనం): శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని బాలాజీనగర్‌లోని సీతారామస్వామి మందిరంలో శ్రీదేవీ, భూదేవీ సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాన్ని వేడుకగా శుక్రవారం నిర్వహించారు. పంచామృతాభిషేకాలు, పూజలను ఆలయ ప్రధానార్చకుడు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో జరిపారు. ఉభయకర్తలుగా బాలవెంకటఅశోక్, అనూరాధ దంపతులు, లక్ష్మీవెంకట ఇందూధర్, బలరామకృష్ణ వ్యవహరించారు. సీతారామస్వామి మందిరం, వాకాటి నరసయ్య త్యాగరాజ కల్యాణ మండప కమిటీ నిర్వాహకులు అమర్తలూరు వెంకటేశ్వర్లుగుప్తా, సోమిశెట్టి వెంకటరత్నం, అమరా మోహన్‌రావు, పూర్ణచంద్రరావు, వెంకయ్య పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం



సత్కార గ్రహీతలతో ఆనం అరుణమ్మ, స్రవంతి

నెల్లూరు(బృందావనం): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నగరంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ చూపిన మహిళలను సత్కరించారు.

➡ మహిళలు అన్ని రంగాల్లో ఉన్నతంగా ఎదగాలని జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, మేయర్ స్రవంతి కాంక్షించారు. నగరంలోని పురమందిరంలో మహిళా దినోత్సవాన్ని కొండూరు హరినారాయణరెడ్డి చారిటబుల్ ట్రస్ట్, పినాకినీ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి, జ్యోత్స్న, సరస్వతి, పద్మ, లక్కా కవితారెడ్డి, కన్యాకుమారి, అనూరాధ, సంధ్యశేఖర్, వజ్రమ్మ, ఓంకారం అనితలక్ష్మి, అవధానం భారతిని సత్కరించారు. జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ ఉషాకిరణ్, మొబీనా, దేవీకుమారి, కొండూరు హరినారాయణరెడ్డి, మురళీమోహన్‌రాజు, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

➡ వివిధ సినిమాల్లో నటించిన రేణుప్రియ, రిషిత, స్మైలీరాజీ, సుఫియా, శిరీష తదితరులను 25 కళాసంఘాల అధ్యక్షుడు అమరావతి కృష్ణారెడ్డి సత్కరించారు. గాంధీబొమ్మ సమీపంలోని అమరావతి చాంబర్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కళాసంఘాల కన్వీనర్లు దొర్నాల హరిబాబు, అమీర్‌జాన్, భాస్కర్, హరనాథ్‌రెడ్డి, నెల్లూరు సినిమా అసోసియేషన్ నేతలు రెమో, కొండిపోగు వెంకటేష్, బన్నీ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

➡ నీలగిరి సంఘంలోని హెబ్రోన్ బిలీవర్స్ అసెంబ్లీస్‌లో మహిళా దినోత్సవాన్ని డాక్టర్ సుహాసిని అధ్యక్షతన నిర్వహించారు. వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన 60 ఏళ్లపైబడిన మహిళలను సత్కరించారు. ప్రేమలత, వేదవల్లి, దేవసేన, సుజాత, పద్మనాథ, హరిప్రియ, సునీత, చర్చి నిర్వాహకుడు రెవరెండ్ డేవిడ్ దయాసాగర్ పాల్గొన్నారు.

నెల్లూరు(సెంట్రల్): రాష్ట్రంలో మహిళలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని ఏఎంసీ చైర్మన్ పేర్నేటి కోటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. నెల్లూరులోని మార్కెట్ కమిటీలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను సత్కరించారు. వైస్ చైర్మన్ సుధాకర్, డైరెక్టర్ వెంకటేష్ పాల్గొన్నారు.

నెల్లూరు(టౌన్): నగరంలోని ఓ ఫంక్షన్ హాల్లో మహిళా ఉపాధ్యాయులను ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో సత్కరించారు. సమగ్ర శిక్ష ఏపీసీ ఉషారాణి, ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిరంజీవి, బాధ్యులు శైలజ, సులోచనమ్మ, విజయభారతి, సుల్తానా, గౌరి, పద్మజ, సుధారాణి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

➡ నగరంలోని బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌లో సావిత్రిబాయి పూలే, రమాబాయి, మదర్‌థెరీసా చిత్రపటాలకు బీటీఏ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. బీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్, మహిళా కార్యదర్శి మేరీస్టెల్లా, కార్యదర్శులు మంజుల, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, ఆర్థిక కార్యదర్శి ఆదినారాయణ, ఉపాధ్యక్షులు మనోజ్‌కుమార్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో మహిళా దినోత్సవాన్ని ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. 30 మంది మహిళలను డిస్ట్రిక్ట్ 203 గవర్నర్ పలగాటి శ్రీనివాసులురెడ్డి సత్కరించారు. అంతర్జాతీయ వాకర్స్ కోఆర్డినేటర్ బలరామయ్యనాయుడు, అసోసియేషన్ అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి, కార్యదర్శి నజీర్ అహ్మద్, కోశాధికారి సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.



మార్కెట్ కమిటీ కార్యాలయంలో..



ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో..



బీటీఏ ఆధ్వర్యంలో..



ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో..

జీతాలిప్పించాలని వినతి

నెల్లూరు(అర్బన్): సాంకేతిక కారణాలతో 2019లో తమకు ఆగిపోయిన మూడు నెలల జీతాలను తిరిగి చెల్లించేలా చర్యలు చేపట్టాలని దర్గామిట్టలోని ప్రభుత్వ ఆస్పత్రి సెక్యూరిటీ సిబ్బంది కోరారు. ఈ మేరకు ఆస్పత్రిలో ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రాన్ని శుక్రవారం అందజేశారు. సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): రంగనాయకులపేట ఫీడర్‌లో మరమ్మతులు, తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించనున్న నేపథ్యంలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా శనివారం ఉండదని నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సోమశేఖర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గోపురంవీధి, బుజ్జమ్మరేవు, రంగనాయకులపేట, ఉప్పరపాళెం తదితర ప్రాంతాల్లో ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా ఉండదని చెప్పారు.

11న సాయాజీరావు గైక్వాడ్ జయంతి

నెల్లూరు(మినీబైపాస్): బాబాసాహెబ్ అంబేడ్కర్‌ను చదివించిన విద్యాదాత, బరోడా మహారాజు సాయాజీరావు గైక్వాడ్ జయంతి వేడుకలను సోమవారం నిర్వహించనున్నామని అంబేడ్కర్ మిషన్ జనరల్ సెక్రటరీ పవన్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో ఆయన మాట్లాడారు. దర్గామిట్టలోని అంబేడ్కర్ భవన్‌లో నిర్వహించనున్న కార్యక్రమానికి తరలిరావాలని కోరారు.

మహిళలకు అండగా నిలవాలి



లావణ్య

నెల్లూరు(అర్బన్): మహిళలకు అండగా ఉంటూ.. తోడ్పాటునందించాలని జీజీహెచ్ న్యూరాలజీ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ కుంకాల లావణ్య పేర్కొన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆమె మాట్లాడారు. పురుషులతో సమానంగా రాణిస్తున్న మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని కోరారు.

అభినందన



సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై అభిమానం.. ఆయన ప్రవేశ పెట్టిన పథకాలకు ఆకర్షితులై వాటిపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు శ్రీకాకుళం జిల్లాకు చెందిన సన్యాసిరావు బైక్ యాత్రను చేపట్టారు. ఈ యాత్ర నెల్లూరుకు శుక్రవారం చేరుకుంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం వద్ద ఆయన్ను ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి ఖలీల్ అహ్మద్ తదితరులు అభినందించారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నెల్లూరు